సంపుటి :02 సంచిక :148 పేజీలు :06
వెల ₹5
# అక్షర దర్బార్
www.aksharadarbar.com
Voice of the people
బుధవారం 30, జూలై 2025

## వర్షాకాలాన సాగర్ తీరాన !



శ్రీశైలం నుంచి నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ భారీగా ఇన్‌ఫ్లో వస్తుండటంతో మంత్రులు ఉత్తమ్, అడ్లూరి లక్ష్మణ్ ఇటీవల 26 క్రస్ట్ గేట్లు ఎత్తి సాగరం వైపునకు నీటిని విడుదల చేసిన విషయం తెలిసిందే. గేట్ల నుంచి జాలువారు తున్న కృష్ణమ్మ సోయగాలను తిలకించేందుకు పర్యాటకులు తరలివస్తున్నారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు గాను ప్రస్తుతం 586.00 అడుగులవద్ద నీరు నిల్వవుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 300.3200 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇన్‌ఫ్లో 2,82,364 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 2,47,213 నమోదవుతున్నది.

–అక్షరదర్బార్, నాగార్జునసాగర్





## 'కాళేశ్వరం'పై ప్రభుత్వానికి నివేదిక

- నీటిపారుదలశాఖ కమిషనర్‌కు అందజేత
- 15 నెలల పాటు విచారించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్
- వివిధ హోదాల్లో పనిచేసిన 115 మంది సాక్ష్యాలు రికార్డు
- నాటి సీఎం కేసీఆర్, నాటి మంత్రులు హరీశ్ రావు, ఈటల వాంగ్మూలాలు సైతం..

05

'తెలంగాణ కోటి ఎకరాల మాగాణి' అన్న నినాదంతో గత ప్రభుత్వం 96 వేల కోట్ల నిధులతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించింది. కట్టిన కొంతకాలంలోనే ప్రాజెక్ట్ పరిధిలోని మేడిగడ్డ బరాజ్ కుంగుబాటుకు గురైంది. బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దల ధన దాహం కారణంగానే కుంగుబాటు జరిగిందని అధికార పార్టీ దుమ్మెత్తిపోసింది. రెండు వైపులా నిందారోపణలు, ప్రతిదాడులు ఎలాగున్నా.. కుంగుబాటు వెనుక ఉన్న జరిగిన అవకతవలకలు తేల్చడానికి గతేడాది మార్చి 14న జస్టిస్ పినాకీ చంద్రఘోష్ కమిషన్ రంగంలోకి దిగింది. నిర్మాణం వెనుక లోతైన అధ్యయనం చేసింది. నాడు నీటిపారుదల శాఖలో పనిచేసిన విచారించింది. అంతేకాదు.. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు ఈటల రాజేందర్, హరీశ్‌రావును నుంచి కూడా వాంగ్మూలం తీసుకున్నది. కమిషన్ సుమారు 15 నెలల పాటు మొత్తంగా 115 మందిని విచారించింది. వాంగ్మూలాలు, సాక్ష్యాలు నమోదు చేసింది. కమిషన్ గురువారం ఎట్టకేలకు హైదరాబాద్‌లోని సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమక్షంలో నీటి పారుదలశాఖ కమిషనర్ రాహుల్ బొజ్జాకు అందజేసింది. -అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి



## గౌతమి విషాదం

# 17 ఏళ్ల చేదు జ్ఞాపకం

### రన్నింగ్‌లో ఉన్న రైలులో షార్ట్‌సర్క్యూట్




ఆరోజు 2008 జూలై 31. అర్ధరాత్రి. అది వరంగల్ జిల్లా (ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా). గౌతమి ఎక్స్‌ప్రెస్. సికింద్రాబాద్ నుంచి కాకినాడకు వెళ్తున్నది. రైలు కేసముద్రం దాటుతున్నది. ఉన్నట్టుండి రైలులో షార్ట్ సర్క్యూట్ సంభవించింది. మంటలు క్రమ క్రమంగా ఒక బోగి నుంచి ఒక బోగికి అంటుకున్నాయి. అగ్ని కీలలు వ్యాపించాయి. 32 మంది అమాయక ప్రయాణికుల ప్రాణాలను కబళించాయి. ప్రయాణికుల ఆక్రందనలు, మంటల మృత్యు గీతికలు ఇప్పటికీ ఆ ప్రాంత ప్రజల మనసుల్లో చెరిగిపోని చేదు జ్ఞాపకంగా మిగిలాయి. కేసముద్రం - తాళ్లపూసలపల్లి రైల్వేస్టేషన్ల మధ్య జరిగిన ఈ దుర్ఘటనకు ఈ గురువారానికి 17 ఏళ్లు పూర్తయ్యాయి.

- అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

- ప్రయాణికులు కిక్కిరిసిన బోగీలో అగ్నిప్రమాదం
- నాలుగు బోగీలకు వ్యాపించిన మంటలు
- ఊపిరాడక ఇద్దరు మృతి.. మరో 30 మంది సజీవ దహనం

02



## మూడు నెలల్లో నిర్ణయం తీసుకోండి !

- 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలకు 90 రోజుల గడువు
- తెలంగాణ స్పీకర్ కు సుప్రీం కోర్టు ఆదేశం
- న్యాయస్థానం తీర్పుపై బీఆర్ఎస్ శ్రేణుల హర్షం

05

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఒక పార్టీ నుంచి బీఫారం తీసుకుని, ఆ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, తర్వాత పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ ముందుగా హైకోర్టును తర్వాత అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌పై సుప్రీం కోర్టు గురువారం తుది తీర్పు ఇచ్చింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ శాసనసభ స్పీకర్‌ను ఆదేశించింది. ఈ తీర్పు జూలై 31, 2025న వెలువడింది.

—అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

అక్షర దర్బార్ Voice of the people





# గౌతమి విషాదం

## 17 ఏళ్ల చేదు జ్ఞాపకం

### రన్నింగ్‌లో ఉన్న రైలులో షార్ట్‌సర్క్యూట్

**ఆరోజు 2008 జూలై 31. అర్ధరాత్రి. అది వరంగల్ జిల్లా (ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా). గౌతమి ఎక్స్‌ప్రెస్ . సికింద్రాబాద్ నుంచి కాకినాడకు వెళ్తున్నది. రైలు కేసముద్రం దాటుతున్నది. ఉన్నట్టుండి రైలులో షార్ట్ సర్క్యూట్ సంభవించింది. మంటలు క్రమ క్రమంగా ఒక బోగి నుంచి ఒక బోగికి అంటుకున్నాయి. అగ్ని కీలలు వ్యాపించాయి. 32 మంది అమాయక ప్రయాణికుల ప్రాణాలను కబళించాయి. ప్రయాణికుల ఆక్రందనలు, మంటల మృత్యు గీతికలు ఇప్పటికీ ఆ ప్రాంత ప్రజల మనసుల్లో చెరిగిపోని చేదు జ్ఞాపకంగా మిగిలాయి. కేసముద్రం - తాళ్లపూసలపల్లి రైల్వేస్టేషన్ల మధ్య జరిగిన ఈ దుర్ఘటనకు ఈ గురువారానికి 17 ఏళ్లు పూర్తయ్యాయి.**

—అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి



కాలిపోయిన బోగీలను పరిశీలిస్తున్న మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి (ఫైల్)



కేసముద్రం రైల్వే స్టేషన్‌లో పరిస్థితిని తెలుసుకుంటున్న నాటి మహబూబాబాద్ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు (ఫైల్)





2008 జూలై 31న అర్ధరాత్రి 1:10 గంటల సమయం. సికింద్రాబాద్ నుంచి కాకినాడకు వెళ్తున్న గౌతమి ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణికులంతా గాఢ నిద్రలో ఉన్నారు. మరికొద్ది గంటల్లో తమ గమ్యస్థానాలకు చేరుకుంటామనే ధీమాతో హాయిగా నిద్రపోయారు. కానీ, వారికి అదే చివరి రాత్రి అవుతుందని ఎవరూ ఊహించలేదు. కేసముద్రం- తాళ్ళపూసలపల్లి మధ్య రైలు ప్రయాణిస్తుండగా, ఒక్కసారిగా S9 బోగీలో మంటలు చెలరేగాయి. షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగిందని అప్పట్లో గుర్తించారు. పైన ఉన్న ఓ ఫ్యాన్ నుంచి మంటలు ప్రారంభమై, క్షణాల్లో ఎస్ 10, ఎస్11, ఎస్12, ఎస్13 బోగీలకు వ్యాపించి పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో 32 మంది అగ్నికి ఆహుతయ్యారు. వారిలో ఇద్దరు మహిళలు ఊపిరాడక మృతిచెందగా, మిగతా 30 మంది సజీవదహనమయ్యారు. 50 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. కాలిన మృతదేహాలను గుర్తించడం నాటి యంత్రాంగానికి కష్టతరమైంది. డీఎన్‌ఏ పరీక్షలు నిర్వహించి కొందరిని గుర్తించినా, మరో 20 మంది మృతదేహాలను గుర్తించలేకపోయారు. ఆ గల్లంతైన వారి కోసం కుటుంబ సభ్యులు రెండేళ్లపాటు నిరీక్షించారు. మానవహక్కుల కమిషన్ ఆదేశాల మేరకు 2010 ఏప్రిల్‌లో, అంటే ప్రమాదం జరిగిన తొమ్మిది నెలల తర్వాత, మరణ ధృవీకరణ పత్రాలు జారీ చేశారు. అప్పుడే వారి కుటుంబాలకు రైల్వే శాఖ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి పరిహారం అందింది.

**- ఉలిక్కిపడిన కేసముద్రం..**

ఈ విషాద వార్త తెలియగానే కేసముద్రం ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. రైల్వే ఉన్నతాధికారులు, నాటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, కేంద్ర రైల్వే సహాయ మంత్రి నారాయణ్‌బావు రత్వా సహా పలువురు ఉన్నతాధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి స్వయంగా దగ్ధమైన బోగీలను పరిశీలించారు. నష్టాన్ని అంచనా వేశారు. మృతులు, బాధిత కుటుంబాలను ఓదార్చారు. పది రోజుల పాటు సంఘటనా స్థలం వద్ద ఆందోళన చేపట్టారు. తమ వారి అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు అవకాశం కల్పించాలని, వారి అస్తికలు అప్పగించాలని కోరారు. అగ్నిప్రమాదం కారణంగా నాడు రెండు రోజుల పాటు కాజీపేట - విజయవాడ వైపు రెండురోజులు రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. అలా గౌతమి ఎక్స్‌ప్రెస్ ప్రమాదం ఒక చేదు జ్ఞాపకంగా మిగిలిపోయింది. ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా రైల్వే శాఖ పటిష్టమైన చర్యలు తీసుకోవాలని నాడు పెద్ద ఎత్తున ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు డిమాండ్ చేశారు. రైళ్లలో అగ్నిప్రమాద నివారణకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని, బోగీలలో అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ వినిపించారు. షార్ట్ సర్క్యూట్లను నివారించడానికి విద్యుత్ వ్యవస్థను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని కోరారు.

- ❖ ప్రయాణికులు కిక్కిరిసిన బోగీలో అగ్నిప్రమాదం
- ❖ నాలుగు బోగీలకు వ్యాపించిన మంటలు
- ❖ ఊపిరాడక ఇద్దరు మృతి.. మరో 30 మంది సజీవ దహనం




రైలులో సజీవదహమైన మృతదేహాల మాంసపు ముద్దలు (ఫైల్)



కాలిన బోగీలు





వివరాలు తెలుసుకుంటున్న ఎర్రబెల్లి దయాకర్ రావు, నూకల నరేశ్ రెడ్డి (ఫైల్)

# తిరుమలగిరి సర్పంచ్ బరిలో ఉంటా..

- గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్



అక్షర దర్బార్, రేగొండ : కాంగ్రెస్ పార్టీ అనుమతిస్తే భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచన మేరకు రిజర్వేషన్ ప్రకారం తిరుమలగిరి గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తానని ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్ ఓ ప్రకటనలో తెలిపారు. అన్ని అనుకూలిస్తే పార్టీ పెద్దల నిర్ణయం మేరకు తాను బరిలో ఉంటానని అన్నారు. తిరుమలగిరి గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేసి ప్రజల మన్ననలు పొందేలా పని చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల కోసమే తాను పని చేస్తానని వారి చల్లని దీవెనలు తనపై ఉండి సర్పంచ్ గా గెలిపించాలని ఈ విధంగా వారు కోరారు. గ్రామంలో కొంత అభివృద్ధి సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చొరవతో వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. మేము అధికారంలోకి వచ్చి రెండేళ్లే అవుతుందని గ్రామ అభివృద్ధి పై ప్రజలు కొంత ఓపికతో ఉంటే పనులు పూర్తవుతాయని విజేందర్ అన్నారు.

# విరమణ పొందిన పోలీసు అధికారులకు సన్మానం



అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్ : పోలీసుశాఖలో 35 ఏళ్ల పాటు సమర్థవంతంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న రేగొండ ఏఎస్ఐ మల్యాల ప్రభాకర్, ఘనపురం ఎస్ఐ బైరీ అబ్బయ్యలను, జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పూలమాలలు, శాలువాలతో సన్మానించి, వారికి జ్ఞాపికను అందజేసారు. ఈ సందర్భంగా సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయమని, అంకిత భావంతో ఇరువురు పోలీసు అధికారులు ప్రజలకు విశిష్ట సేవలందించారని ఎస్పీ కొనియాడారు. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతిఒక్కరూ విరమణ పొందుతారని, వారి భావిజీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ ఏ.నరేష్ కుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్లు నగేష్, రత్నం, శ్రీకాంత్ జిల్లా పోలీసు అధికారుల సంఘం నేత, యాదిరెడ్డి, పదవి విరమణ పొందుతున్న ప్రభాకర్, అబ్బయ్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## మొగుళ్లపల్లి ఎంపీడీవోగా సురేందర్ గౌడ్



అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : మొగుళ్లపల్లి ఎంపీడీవో గా జి సురేందర్ గౌడ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గత పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా కు బదిలీ అయిన జి సురేందర్ గౌడ్, రవీంద్ర నాథ్ రెగ్యులర్ బదిలీల్లో భాగంగా భూపాలపల్లి జిల్లాకు ఇద్దరు ఎంపీడీవోలను కేటాయించగా రవీంద్రనాథ్ ను మహా ముత్తారం ఎంపీడీవో గా సురేందర్ గౌడ్ ను మొగుళ్ళపల్లి ఎంపీడీవో బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలు జారీ చేశారు. జి సురేందర్ గౌడ్ గతంలో రేగొండ ఎంపీడీవో గా కూడా విధులు నిర్వహించారు.

## ధర్నా విజయవంతం చేయాలి




అక్షర దర్బార్, శాయంపేట : విద్య, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఆగస్టు 5న జిల్లా కేంద్రాల్లో చేపట్టే ధర్నాకు ఉపాధ్యాయులు హాజరుకావాలని యూఎస్పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాయకులు నన్నేబోయిన తిరుపతి పిలుపునిచ్చారు. పెద్దకొడపాక ఉన్నత పాఠశాలలో గురువారం ధర్నా కరపత్ర ఆవిష్కరణలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు చంద్రయ్య, శ్రీరామ్, రాజారామ్, రజనీ కాంత్, విద్యాసాగర్, ప్రధానోపాధ్యాయులు సారయ్య, ఉపాధ్యాయులు రఘు, బాలాజీ, జోష్న, కవిత, రేణుక పాల్గొన్నారు.

## ఏపీఎం రవివర్మ జగిత్యాలకు బదిలీ

- ఘనంగా వీడ్కోలు పలికిన సిబ్బంది

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : మొగుళ్లపల్లి మండలకేంద్రంలోని వెలుగు మండల సమైక్య కార్యాలయంలో ఏపీఎం గా పనిచేస్తున్న అంబాల రవివర్మ జగిత్యాల జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా గురువారం మండల సమాఖ్య కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు కే రమాదేవి, కార్యదర్శి ఆర్ సునీత, కోశాధికారి బి శిరీష, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ నవీన్, ఫీల్డ్ ఆఫీసర్ రాజశేఖర్, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రఫీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు, మండల నాయకులు మంగళపల్లి శ్రీనివాస్, సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీఎం గా పని చేసిన కాలంలో ఆయన మండల సమాఖ్య అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సీసీలు గాజుల బాబురావు, బత్తిని ప్రవీణ్, బత్తినీ శ్రీనివాస్, మొట్లపల్లి విఓఏ వడ్డేపల్లి బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. రవివర్మ సేవలను కొనియాడారు.



# 5 నుండి ముమ్మరంగా బీఆర్ఎస్ గ్రామ కమిటీలు

- కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరిద్దాం..
- పార్టీ మారిన ద్రోహులను తీసుకునేది లేదు
- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి





అక్షర దర్బార్, పరకాల : 420 దొంగ హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కారు ఏ ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం పరకాలలో పట్టణ బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో నెలకొన్న పరిస్థితులపై సమీక్షించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఎన్నికలు ఎప్పుడూ వచ్చినా బీఆర్ఎస్ సత్తా చాటడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికే అవకాశాలు పార్టీ కల్పిస్తుందన్నారు. పార్టీలో ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేదిలేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా పదవులు అనుభవించి మోసం చేసి పార్టీ మారిన ద్రోహులను ఎట్టి పరిస్థితుల్లో తిరిగి తీసుకునేదిలేదని స్పష్టం చేశారు. ఆగస్టు 5తేదీ నుండి పరకాల పట్టణంలో వార్డుల వారీగా సమావేశాలు నిర్వహించి 5 రోజుల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేయాలని సీనియర్ నాయకులకు ఆదేశించారు. అనంతరం పట్టణ కమిటీ ఎన్నిక ఉంటుందని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. కమిటీల ఏర్పాటుకు ఇంచార్జీలుగా పరకాల మాజీ ఎంపీపీ నేతాని శ్రీనివాస్ రెడ్డి, సంగెం మండల మాజీ జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, నడికూడ మండల మాజీ రైతుబంధు కన్వీనర్ సూదాటి వెంకటేశ్వర రావు, దామెర మండల పార్టీ అధ్యక్షులు గండు రాము, పరకాల పట్టణ సమన్వయ కమిటీ సభ్యులను మాజీ ఎమ్మెల్యే నియమించారు. పరకాల మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేసే విధంగా కమిటీల ఏర్పాటు ఉండాలన్నారు. పార్టీలో అవకాశాలు రాని నాయకులు, కార్యకర్తలు నిరాశ చెందవద్దని కోరారు. పార్టీ అందరికి సముచిత స్థానం కల్పిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ అక్రమ కేసులకు, బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని మీకు అండగా ఎల్లపుడు నేను ఉంటానని తెలిపారు. రాబోయే రోజులు బీఆర్ఎస్ వే అన్నారు. భేషిజాలకు వెళ్లకుండా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల సత్తా చాటాలి

- కామారెడ్డిపల్లిలో గ్రామ కమిటీ ఎన్నిక
- ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్



అక్షర దర్బార్, పరకాల : స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల సత్తా చాటాలని బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇన్చార్జ్ ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం పరకాల మండలం కామారెడ్డిపల్లి గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ రాబోయే రోజులలో బీసీలకు రాజ్యాధికారం రావాలంటే మనమంతా ఏకతాటిపై ఉండి స్థానిక సంస్థల ఎన్నికలలో మన బీసీల సత్తా చాటాలని పిలుపునిచ్చారు.

గ్రామ కమిటీ అధ్యక్షులుగా కోడెల సతీష్, ఉపాధ్యక్షులుగా రాపర్తి శ్రీధర్, కాసగాని సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా చిర్ర హరీష్, కార్యదర్శులు రాస రాజేష్, ఎండి.హుస్సేన్, కోశాధికారిగా గోపరాజు లింగస్వామి, కార్యవర్గ సభ్యులుగా దొమ్మటి భద్రయ్య, చిర్ర భద్రయ్య, ఏదునూరి లింగయ్య, దానం ఓదెలు, కొయ్యల అనిల్ కుమార్, కొయ్యల రమేష్, తడక పూర్ణచందర్, కొక్కుల శ్రీనివాస్, దొమ్మటి రమేష్, చిర్ర రాజయ్య, చిర్ర సాంబయ్య, బీసీ కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వేములపల్లి సుబ్బారావుకి కేంద్ర ప్రభుత్వ డాక్టరేట్ పురస్కారం



అక్షర దర్బార్, నర్సంపేట : నిరుపేద విద్యార్థులకు అండగా ఉంటూ వారి జీవితాల్లో చదువుల వెలుగులు నిపుతున్నగీతాంజలి విద్యాసంస్థల ఛైర్మన్ వేములపల్లి సుబ్బారావును కేంద్ర ప్రభుత్వం గౌరవ డాక్టరేట్ పురస్కారంతో సత్కరించింది. గీతాంజలి విద్యాసంస్థలలో చదువుతూ తల్లిదండ్రులను కోల్పోయి ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులకు పదవ తరగతి వరకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందిస్తున్న గీతాంజలి స్కూల్ యాజమాన్యానికి కేంద్ర ప్రభుత్వం అరుదైన గౌరవాన్ని అందించింది. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ఎంపిక చేయబడిన అనేక సంస్థల మధ్య గీతాంజలి స్కూల్ ప్రాధాన్యతను గుర్తించి "సామాజిక విద్య సేవ" విభాగంలో గౌరవ డాక్టరేట్ (హానరీ డాక్టర్ రేట్) ను కేంద్ర ప్రభుత్వం నుండి సుబ్బారావు అందుకున్నాడు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జగదీష్ ముఖిజీ, అస్సాం, నాగాలాండ్, మిజోరం రాష్ట్రాల మాజీ గవర్నర్, చిరాగ్ పాశ్వాన్ జీ, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి, మీనాక్షి లేఖి జీ, మాజీ విదేశాంగ సహాయ మంత్రి, చందన్ కుమార్ చౌదరి జీ, ఢిల్లీ శాసన సభ సభ్యుడు, నుష్రత్ భారుచా, భారతీయ బాలీవుడ్ నటి, నవాబ్ నజాఫ్ అలీ ఖాన్, హైదరాబాద్‌లోని నిజాం కుటుంబ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెనిజులా, మాల్దీవులు, ఇరాక్, రువాండా, తైమూర్-లెస్టే, బోస్నియా, హెర్జెగోవినా వంటి దేశాల నుండి వివిధ దౌత్యవేత్తలు, రాయబారులు, మొదలగు మంత్రులు విద్యావేత్తల సమక్షంలో ఫోటో డాక్టరేట్ పురస్కారాన్ని పొందడం జరిగింది. ఈ సందర్భంగా గీతాంజలి స్కూల్ ఛైర్మన్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ,"ఈ గౌరవం మాకు ప్రోత్సాహం. ఇది మా బాధ్యతను మరింత పెంచింది. ఇంకా ఎంతో మంది పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యా చేరువయ్యేలా మా సేవలను విస్తరించబోతున్నామని తెలిపారు. నర్సంపేట ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ వార్తను సంతోషంగా స్వాగతించారనీ తెలిపారు. ప్రభుత్వం ఇలా ఉత్తమ విద్యాసంస్థలకు గుర్తింపు ఇవ్వడం, ఇతర సంస్థలకు ప్రేరణగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. మరింత రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తామని తెలిపారు.

# నక్సలైట్ల ముసుగులో డబ్బులు వసూళ్లు..

- నకిలీ నక్సలైట్ ను అరెస్ట్ చేశాం
- చిట్యాల సీఐ డీ మల్లేశ్

అక్షర దర్బార్, చిట్యాల : నక్సలైట్ల ముసుగులో డబ్బులు వసూలు చేస్తున్న నకిలీ నక్క లైట్ ను అరెస్టు చేసినట్లు సీఐ. మల్లేష్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి రేగొండ మండలం రంగయ్యపల్లి గ్రామానికి చెందిన పల్లెపాటి గోపాల్ రావు ఈ మధ్యలో తాగుడికి, పేకాటకు బానిసై ఖర్చులు ఎక్కువ అయ్యి అడ్డదారిలో పైసలు సంపాదించాలని ఉద్దేశంతో నక్సలైట్ల పేరుతో తనే ఒక లేఖను సృష్టించి దాదాపు 10 రోజుల క్రితం చిట్యాల మండలంలోని శాంతినగర్ సమీపంలోని లక్ష్మీనర సింహ రైస్ మిల్ కి వెళ్లి ఓనర్ శేఖరయ్యను కలిశాడు. మావోయిస్టు పార్టీ వారు ఇచ్చినట్లుగా ఒక కవర్ని అందించగా శేఖరయ్య ఆ కవర్ని చించి అందులోని మావోయిస్టు వారు రాసినట్లుగా గోపాల్ రావు రాసిన విషయాన్ని చదవగా పార్టీ ఆదేశానుసారం మీరు పార్టీ కోసం 25 లక్షల రూపాయలను పార్టీకి కి చందా రూపకంగా మీ కెపాసిటీకి తగ్గట్లు డబ్బులు ఇవ్వాలని చెప్పి ఆ లేఖలో కోరడం జరిగింది. ఇప్పటికిప్పుడు ఒక లక్ష రూపాయలను ఇవ్వాలని చంపేస్తానని బెదిరించాడు. 25 లక్షల రూపాయలను వారం రోజుల్లో ఇవ్వని మీరు ప్రాణాలతో ఉండరని శేఖరయ్యతో చెప్పి హెచ్చరిస్తూ అతన్ని భయపెట్టినాడు. ఇట్టి విషయం గురించి శేఖరయ్య బుధవారం చిట్యాల పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా పక్కా సమాచారముతో గురువారం అట్టి డబ్బులు తీసుకుందామని గోపాల్ రావు తన ద్విచక్ర వాహనం పై లక్ష్మీనరసింహ రైస్ మిల్లు కి వెళ్ళే టైంలో కైలాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఉదయం పోలీసు వారు వాహన తనిఖీ చేస్తూ గోపాల్ రావు నీ పట్టుకొని



తమదైన శైలిలో విచారించగా నిజం ఒప్పు కొన్నాడని తెలిపారు. గోపాల్రావును అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించడం జరిగిందని చిట్యాల సీఐ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మావోయిస్టు ల పేరుతో ఎవరైనా వసూళ్లకు పాల్పడితే పోలీస్ దృష్టికి తీసుకు రావాలని సీఐ కోరారు.



# గురుకులాలలో మెరుగైన వసతులు కల్పించాలి

- గురుకుల విద్యాలయాలను తనిఖీ చేసిన గండ్ర దంపతులు

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : మొగుళ్లపల్లి మండలం లోని మహాత్మా జ్యోతి రావు పూలే, కొరికిశాల గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ & భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ. మొగుళ్లపల్లి మండలంలోని మహాత్మా జ్యోతి రావు పూలే స్కూల్, కొరికిశాల గ్రామంలోని కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయాలను సందర్శించడం జరిగిందిఅని తెలిపారు. నీటి వసతి, మిషన్ భగీరథ నీళ్ళు ఎక్కువ సరఫరా చేయాలని గ్రిడ్ ఏఈ తో మాట్లాడి సమస్యలను వివరించారు. అంతేకాకుండా దాదాపు 1000 మంది విద్యార్థులు ఉన్న స్కూల్ లో కరెంట్ తీగలు వేలాడుతున్నాయి, సరి అయిన స్విచ్ బోర్డ్స్ లేవు, ట్యాప్ లు పోయి నీరు వృథాగా పోతుంది అని తెలిపారు. స్కూల్లో పర్మినెంట్ గా ఒక్క ఎలక్ట్రీషియన్, వెల్డర్ లను నియమించాలని, నీటి సమస్య తీర్చడం కొరకు బోర్లు వేయాల్సిన అవసరం ఉందన్నారు. కరెంట్ తరచు పోతున్న కారణంగా సోలార్ లైట్స్, సోలార్ వాటర్ హీటర్స్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కోరారు. అనంతరం కొరికిశాలలోని కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయం ను సందర్శించి డైట్



మెనూ ఉంధి, కానీ మెనూ ప్రకారం భోజనం తయారు చేయడం లేదని మండిపడ్డారు. జిల్లా కలెకర్ట్ ఈ సమస్యలు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం గండ్ర జ్యోతి విద్యార్థుల సౌకర్యార్థం బాలికలకు అత్యవసరమయిన నాప్కిన్ స్టాండ్ అందచేశారు.

## జాఫర్ రిజ్వీని పరామర్శించిన ఎమ్మెల్యే



అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణ కాంగ్రెస్ నాయకుడు ఎండీ జాఫర్ రిజ్వీ అనారోగ్యంతో బాధపడుతుండగా గురువారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జాఫర్ రిజ్వీ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించడం జరిగింది. వారి వెంట పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, ఆలయ చైర్మన్ కొలువు రాజేశ్వరరావు, సమన్వయ కమిటీ సభ్యులు మెరుగు శ్రీశైలం గౌడ్, పాడి ప్రతాప్ రెడ్డి, చందుపట్ల రాఘవరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ భిక్షపతి, రవి బొచ్చు, శ్రీధర్, ఎండీ ఆలీ, కార్యకర్తలు ఉన్నారు.

# బ్రిడ్జ్ లో ఘనంగా వన మహోత్సవం

అక్షర దర్బార్ , నర్సంపేట : తెలంగాణ వన మహోత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా బాలాజీ విద్యాసంస్థలలో వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థలు సెక్రెటరీ కూడా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథి హాజరై విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వన మహోత్సవం అనేది ప్రతి సంవత్సరం జూలై నెలలో జరుపుకునే హరిత పండుగ అన్నారు. ఇండియాలో చెట్ల పెంపకం పండుగ, వనాలు పెంచే ఉద్దేశంతో సామూహికంగా అధిక సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమమన్నారు. మానవ మనుగడకు మొక్కలను విరివిగా పెంచి వాటిని రక్షించడం మనందరి కర్తవ్యమని గుర్తు చేశారు. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంలో (గ్లోబల్ వార్మింగ్ )మానవ శ్రేయస్సును ప్రోత్సహించడంలో చెట్లు ఎంతో ముఖ్యమని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భూ తల్లిని కాపాడుకోవడం భారతీయ సంస్కృతి, వారసత్వాన్ని ప్రతిబింభించేలా విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు "వనమహోత్సవం - 2025" చిత్రలేఖనం, క్విజ్ పోటీలను నిర్వహించారు. చక్కని ప్రదర్శన చేసిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు నగదు పురస్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎన్సీసీ క్యాడేట్లు పాల్గొన్నారు.



# బాలాజీ టెక్నోస్కూల్లో విద్యార్థుల మాక్ పోలింగ్




అక్షర దర్బార్, నర్సంపేట : మండలంలోని లక్నేపల్లిలో గల బాలాజీ టెక్నో స్కూల్లో విద్యార్థులలో ఓటింగ్ పై అవగాహన కల్పించేందుకు మాక్ ఓటింగ్ నిర్వహించగా ఓటింగ్ లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్ర ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత బలమైన ప్రజాస్వామ్య దేశాలలో భారతదేశం ఒకటన్నారు. ప్రజాస్వామ్య దేశాలలో రహస్య బాలెట్ ద్వారా ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడం శ్రేయస్కరమని తెలిపారు. స్వచ్ఛమైన పరిపాలన అందిస్తేనే ప్రజాస్వామ్యం బలంగా ఉంటుందని తద్వారా ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశం సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు దోహదపడుతుందని తెలిపారు. మన దేశంలో స్వాతంత్ర్యానంతరం 1952 లో మొట్టమొదటిసారిగా సార్వత్రిక ఎన్నికలు జరిగాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా చాగంటి క్రాంతి కుమార్, పోలింగ్ ఆఫీసర్ గా ఎం.డి రియాజుద్దీన్ పోలింగ్ సిబ్బందిగా ఉపాధ్యాయులు ఆర్లయ్య, అనిల్, శంకర్ బాబు, సంగీత, సతీష్, కవిత పాల్గొన్నారు. ఎన్.సి.సి క్యాడేట్లు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు ఊడుతయ్..తస్మాత్ జాగ్రత్త...

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- దుగ్గొండి కేజీబీవీ ఆకస్మిక తనిఖీ

అక్షర దర్బార్, దుగ్గొండి : విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉద్యోగాలు ఊడుతాయి..తస్మాత్ జాగ్రత్త..అంటూ కేజీబీవీ సిబ్బందిపై వరంగల్ జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మల్లంపల్లిలోని కస్తూర్భా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. హైస్కూల్లో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును సందర్శించి విద్యార్థులకు నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ హెల్త్ క్యాంప్ లో బ్లడ్ గ్రూప్, షుగర్ థైరాయిడ్, కళ్ళ పరీక్షలు, ఎనిమియా, హిమోగ్లోబిన్ వంటి పరీక్షలను నిర్వహించి హెల్త్ కార్డులో ఒక్కొక్క విద్యార్థికి ఒక్కొక్క కార్డులో వివరాలు నమోదు చేసి ఈ క్యాంపులను తరచుగా నిర్వహించడం జరుగుతుందని, పిల్లల ఆరోగ్య పరిస్థితులను బట్టి వారికి మందులు, ఆహార అందించుటకు టీచర్లు కృషి చేయాలని వైద్య సిబ్బందికి



సూచించారు. పరీక్షించిన అనంతరం విద్యార్థులకు కిషోర రక్ష ఆరోగ్య కార్డులను కలెక్టర్ అందజేశారు. అనంతరం కేజీబీవీలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును కలెక్టర్ పరిశీలించారు. కుళ్ళిపోయిన కూరగాయలను చూసి జిల్లా కలెక్టర్ వంట మనుషులపై ఆగ్రహం వ్యక్తం చేసి వారిని మార్చాల్సిందిగా ఎస్ ఓ కు సూచించారు. స్టోర్, కిచెన్ రూమ్ ను పరిశీలించి శుభ్రంగా ఉండేలా తరచూ క్లీన్ చేయాలని ఈగలు, దోమలు రాకుండా పెనాయిల్ వేసి శుభ్రం చేయాలని, వర్షాకాలం శుభ్రత పాటించాలని లేదంటే పిల్లలకు అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం కలెక్టర్ పిల్లలతో కలిసి భోజనం చేసి పిల్లలకు ఎక్కువ ఉప్పు, కారం పులుపు తగ్గించాలని సూచించారు. కస్తూర్భా స్కూల్లో ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్స్ ను పరిశీలించి అందులో స్లీపింగ్ బెడ్స్ గురించి ఇద్దరు విద్యార్థులు కంప్లైంట్ బాక్స్ లో వేయడం జరిగిందని అందుకు తగిన ఏర్పాట్లు చేయుటకు ప్రయత్నం చేస్తానని జిల్లా కలెక్టర్ అన్నారు. అనంతరం కస్తూర్భా స్కూల్ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిందిగా సూచిస్తూ జిల్లా కలెక్టర్, జడ్పీ సీఈవో లు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డీఎం అండ్ హెచ్ ఓ సాంబశివ రావు, తహసీల్దార్ రాజేశ్వర్ రావు, కేజీబీవీ హై స్కూల్ హెడ్మాస్టర్ మంజుల ఎంపీడీవో అరుంధతి, డాక్టర్స్, నర్సులు, ఏఎన్ఎమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి సంరక్షణ చేపట్టాలి..

- తాడిచర్ల హైస్కూల్ హెడ్ మాస్టర్ తిరుపతి

అక్షర దర్బార్, మల్హార్ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటికి సంరక్షణ చర్యలు చేపట్టాలని మండల కేంద్రమైన తాడిచర్ల జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ తిరుపతి తెలిపారు. గురువారం పాఠశాల ఆవరణలో కాపురంలో బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ కంపెనీ ఆధ్వర్యంలో 200 వివిధ రకాల మొక్కలు నాటడం జరిగిందన్నారు. మొక్కలు పంపిణీ చేసి నాటినందుకు ఏఎమ్మార్ యజమాన్యానికి హెడ్ మాస్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల దృష్ట్యా వారి అభివృద్ధికి కంపెనీ యాజమాన్యం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్ ఉద్యోగులు అభిషేక్, రమణ మూర్తి, నవీన్, నరేశ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# వర్షా కాలాన.. 'సాగర్' తీరాన..!

అక్షరదర్బార్, నాగార్జునసాగర్ : శ్రీశైలం నుంచి నల్లగొండ జిల్లాలోని నాగార్జున సాగర్ భారీగా ఇన్‌ఫ్లో వస్తుండటంతో మంత్రులు ఉత్తమ్, అడ్లూరి లక్ష్మణ్ ఇటీవల 26 క్రస్ట్ గేట్లు ఎత్తి సాగరం వైపునకు నీటిని విడుదల చేసిన విషయం తెలిసిందే. గేట్ల నుంచి జాలువారుతున్న కృష్ణమ్మ సోయగాలను తిలకించేందుకు పర్యాటకులు తరలివస్తున్నారు. తెలంగాణ, ఏపీ నుంచి అధిక సంఖ్య పర్యాటకులు చేరుకోవడంతో సాగర్ పరిసరాలు రద్దీగా మారాయి. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. సాగర్ వద్ద బుద్ధవనం, అనుపు, ఎత్తిపోతల, కొత్తవంతెన ప్రాంతాల్లో సందడి చేస్తున్నారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు గాను ప్రస్తుతం 586.00 అడుగులవద్ద నీరు నిల్వవుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 300.3200 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇన్‌ఫ్లో 2,82,364 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 2,47,213 నమోదవుతున్నది.







# మూడు నెలల్లో నిర్ణయం తీసుకోండి..!

- 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలకు 90 రోజుల గడువు
- తెలంగాణ స్పీకర్‌కు సుప్రీంకోర్టు ఆదేశం
- న్యాయస్థానం తీర్పుపై బీఆర్ఎస్ శ్రేణుల హర్షం



అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఒక పార్టీ నుంచి బీఫారం తీసుకుని, ఆ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, తర్వాత పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ ముందుగా హైకోర్టును తర్వాత అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌పై సుప్రీం కోర్టు గురువారం తుది తీర్పు ఇచ్చింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ శాసనసభ స్పీకర్‌ను ఆదేశించింది. ఈ తీర్పు జూలై 31, 2025న వెలువడింది. తీర్పు వచ్చిన తర్వాత మూడు నెలలకు మించకుండా నిర్ణయం తీసుకోవాలని దేశ అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించిన సుప్రీంకోర్టు, ఏళ్ల తరబడి ఫిరాయింపు పిటిషన్లు పెండింగ్‌లో ఉంచడం సరికాదని పేర్కొంది. న్యాయస్థానమే అనర్హత వేటు వేయాలన్న విజ్ఞప్తిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం తోసిపుచ్చింది. హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. పార్టీ మారుతున్న ఎమ్మెల్యేల పట్ల పార్లమెంటే చట్టం తీసుకురావాలని అభిప్రాయపడింది. - పిటిషన్లు ఎందుకంటే..బీఆర్ఎస్ కు చెందిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికపూడి గాంధీ, కాలె యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, గూడెం మహిపాల్ రెడ్డి, డాక్టర్ సంజయ్, ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్‌లో చేరడంతో అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద గౌడ్, పాడి కౌశిక్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిటిషన్లు దాఖలు చేశారు. ఇప్పటికే ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల అంశానికి సంబంధించి స్పీకర్‌కు కోర్టులు సూచనలు చేయడం, చర్యలకు నిర్దిష్ట కాలపరిమితి విధించే అంశంలో న్యాయస్థానాలు జోక్యం చేసుకోవచ్చా అన్న అంశంపై సుప్రీం కోర్టు గతంలో తెలంగాణ ప్రభుత్వం, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తరఫున న్యాయవాదుల వాదనలను విన్నది. మూడు రోజులపాటు వరుసగా దీనిపై వాదనలు నడిచాయి. తుది తీర్పును రిజర్వు చేస్తున్నట్టు సుప్రీంకోర్టు ఏప్రిల్ 3న ప్రకటించింది. దేశంలోని రెండు రాజ్యాంగ వ్యవస్థలకు సంబంధించిన అంశం కావడంతో సుదీర్ఘ వాదనలను విన్న జస్టిస్ గవాయ్ ధర్మాసనం, మూడు నెలల్లోగా చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు సూచిస్తూ తీర్పును వెలువరించింది. దీంతో అక్టోబర్ 31వ తేదీలోపు ఫిరాయింపు పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. మరోవైపు సుప్రీంకోర్టు తీర్పువెలువడిన తర్వాత పార్టీ అధినేత కేసీఆర్ ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో మాజీ మంత్రులు, పార్టీ ముఖ్యనేతలు కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డితో భేటీ అయ్యారు. దీంతో ఈ భేటీ ప్రాధాన్యతను సంతరించుకున్నది.- తీర్పును స్వాగతిస్తున్నాం: కేటీఆర్సుప్రీం కోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును బీఆర్ఎస్ స్వాగతిస్తున్నది. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టేందుకు హానికరమైన పద్ధతులకు అడ్డుకట్ట వేసిన సుప్రీకం ప్రధాన న్యాయమూర్తికి మేం కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాలను పటిష్ఠం చేయాలని, ఫిరాయింపులపై ఆటోమేటిక్ గా రద్దు చేయాలని 'పంచ న్యాయ్'లో వాదించిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా న్యాయస్థాన నిర్ణయాన్ని స్వాగతించాలని కోరుకుంటున్నాం. తెలంగాణ స్పీకర్ కూడా తన పదవిని భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడానికి ఉపయోగించుకోరని మేం ఆశిస్తున్నాను.

# ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాం..

– ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు

అక్షరదర్బార్, హనుమకొండ : గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ గౌరవ సభ్యులకు, వారి కుటుంబాలకు ఇన్సూరెన్స్ చేయించి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. అనేక కారణాల వల్ల హామీల అమలు కొంత ఆలస్యమైందని, అందుకు కిషంతవ్యులమని చెప్పారు. ఆర్థిక పరమైన విషయాలు, ఇన్సూరెన్స్ కంపెనీలతో చర్చించటం, కమిటీలో ఏకాభిప్రాయం రావటం ఇలాంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవటం వల్ల ఆలస్యం జరిగిందని వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చుతామని హామీ ఇచ్చారు.ప్రస్తుతం చేస్తున్న ఇన్సూరెన్స్ కు అదనంగా సహజ మరణం వర్తించేలా మరో ప్రత్యేక పాలసీ కూడా చేసేందుకు సంకల్పిస్తామని, అందుకోసం కమిటీలో చర్చించి ప్రకటన చేస్తామని చెప్పారు. ఒకరిద్దరు సభ్యత్వం లేని వ్యక్తులు తమ కమిటీపై బురదజల్లేందుకు చేస్తున్న ప్రయత్నాలను తాము పట్టించుకోబోమని, హద్దు దాటి ప్రవర్తిస్తే వారికి కర్రుకాల్చివాత పెట్టేందుకు అందరూ కలసిరావాలని కోరారు. సభ్యులకు ఇన్సూరెన్స్ అందించేందుకోసం గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య మాట్లాడుతూ తాము ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని, సభ్యులకు మేలు చేసే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని అన్నారు. కార్యక్రమంలో యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి లక్ష్మన్ రావు సభ్యులకు పాలసీ వివరాలను తెలియజేశారు.పలువురు సభ్యుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ యూనియన్ల బాధ్యులు గాడిపెల్లి మధు, వల్లాల వెంకటరమణ, కంకణాల సంతోష్, పెండెం వేణుమాధవ్, గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, కోరుకొప్పుల నరేందర్, మట్ట దుర్గాప్రసాద్, గడ్డం కేశవమూర్తి, బుచ్చిరెడ్డి, రవీందర్ రెడ్డి, సంగోజు రవి, రాజేంద్రప్రసాద్, రాజేశ్వర్ రావు, రవి, రాజేందర్, మెండు రవీందర్, షఫీ, నాగరాజు, చెరుకు వేణుప్రసాద్, బండి పర్వతాలు, విజయ్ కుమార్, హరి,శ్రీధర్, సాల్మన్, వేముల సదానందం, కక్కెర్ల అనిల్ కుమార్, దాసరి ధనుంజయ్, పాషా, ప్రసాదరెడ్డి, రాజు, ప్రెస్ క్లబ్ బాధ్యులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాదరావు, విష్ణువర్ధన్, బూర్ల నరేందర్, వలిశెట్టి సుధాకర్, వీరగోని హరీష్, ఎండీ నయీంపాషా, బాలవారి విజయ్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



# 'కాళేశ్వరం'పై ప్రభుత్వానికి నివేదిక

- నీటిపారుదలశాఖ కమిషనర్‌కు అందజేత
- 15 నెలల పాటు విచారించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్

అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి : 'తెలంగాణ కోటి ఎకరాల మాగాణి' అన్న నినాదంతో గత ప్రభుత్వం 96 వేల కోట్ల నిధులతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించింది. కట్టిన కొంతకాలంలోనే ప్రాజెక్ట్ పరిధిలోని మేడిగడ్డ బరాజ్ కుంగుబాటుకు గురైంది. బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దల ధన దాహం కారణంగానే కుంగుబాటు జరిగిందని అధికార పార్టీ దుమ్మెత్తిపోసింది. రెండు వైపులా నిందారోపణలు, ప్రతిదాడులు ఎలాగున్నా.. కుంగుబాటు వెనుక ఉన్న జరిగిన అవకతవలకలు తేల్చడానికి గతేడాది మార్చి 14న జస్టిస్ పినాకీ చంద్రఘోష్ కమిషన్ రంగంలోకి దిగింది. నిర్మాణం వెనుక లోతైన అధ్యయనం చేసింది. నాడు నీటిపారుదల శాఖలో పనిచేసిన విచారించింది. అంతేకాదు.. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు ఈటల రాజేందర్, హరీశ్‌రావును నుంచి కూడా వాంగ్మూలం తీసుకున్నది. కమిషన్ సుమారు 15 నెలల పాటు మొత్తంగా 115 మందిని విచారింది. వాంగ్మూలాలు, సాక్ష్యాలు నమోదు చేసింది. కమిషన్ గురువారం ఎట్టకేలకు హైదరాబాద్‌లోని సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమక్షంలో నీటిపారుదలశాఖ కమిషనర్ రాహుల్ బొజ్జాకు అందజేసింది.



### నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా..

2023 చివర్లో అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో భారీగా సీపీజీ లోపాలు బయటపడ్డాయి. ఈ క్రమంలోనే మేడిగడ్డ బరాజ్ కుంగింది. పియర్స్ దెబ్బతిన్నాయి. బరాజ్‌లతోపాటు నిర్మాణంలో లోపాలు, వాటి పరిష్కారాలపై గతేడాది మార్చిలో జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్డీఎస్‌ఏ) నిపుణుల కమిటీని నియమించింది. కమిటీ సుదీర్ఘ విరామం తర్వాత నివేదిక సమర్పించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బారజ్‌లపై సమగ్ర పరిశోధనలు చేసి, వాటి పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని ఎన్డీఎసీ తేల్చి చెప్పింది. మూడు బ్యారేజీల నిర్మాణంలో వైఫల్యాలు ఉన్నాయని నివేదికలో స్పష్టం చేసింది. బరాజ్‌ల డిజైన్ల రూపకల్పనలో లోపాలు, తగిన పరిశోధనలు చేపట్టకుండానే అన్నారం, సుందిళ్ల బారజ్‌ల నిర్మాణ స్థలాలు మార్చారని వెల్లడించింది. 2019లో బరాజ్‌ల నిర్మాణం పూర్తయితే.. మేడిగడ్డ బరాజ్ ఏడో పిల్లర్ (2023 అక్టోబర్ 21) కుంగే వరకూ దానిపై ఎటువంటి ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ (ఓఅండ్ఎం) పనులు చేయలేదని ఎన్డీఎస్ఏ స్పష్టం చేసింది. ఈ బ్యారేజీల నిర్మాణానికి వినియోగించే సిమెంట్, స్టీల్, ఇతరత్రా సామగ్రిని పరీక్షించకుండానే వినియోగించారని ఆ నివేదిక సారాంశం.

### కమిషన్ నియామకం..

అసెంబ్లీలో చర్చ సందర్భంగా న్యాయ విచారణకు ఆదేశిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతోపాటు వెంటనే కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణ యం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హై కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి, భారతదేశ మొదటి లోక్‌పాల్‌గా 2019 నుంచి 2022 వరకు పనిచేసిన జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో కమిషన్‌ను ఏర్పాటు చే సింది. జులై ఆఖరులోగా నివేదిక ఇవ్వాలని పే ర్కొంది. అయితే కమిషన్ ఏర్పాటు ఉత్తర్వులు జస్టిస్ ఘోష్‌కు ఏప్రిల్‌లో అందగా, మే నెల నుంచి కార్యకలాపాలు ప్రారంభించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించడంతోపాటు ఎక్కువ మందిని విచారించాల్సి రావడం, క్రాస్ ఎగ్జామినేషన్, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికల పరిశీలన.. ఇలా పలు కారణాలతో కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగిస్తూ వచ్చింది. ఇవాళ జస్టిస్ పీసీ ఘోష్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 606, Telangana State. Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915